## కాణిపాకం దేవస్థానంలో ఈఓ ఆకస్మిక తనిఖీలు

కాణిపాకం, ఆగస్టు 4 ప్రభాతవార్త:



కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారి దేవసా ్థనంలో ఈఓ పెంచల కిషోర్ సోమవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈమేరకు దేవస్థానం లడ్డూపోటు నందు ఆకసి ్మక తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భంగా లడ్డూపోటు లడ్డూ ప్రసాదం తయారీకి వాడే దిట్టం గురించి ఆరా తీశారు. భక్తులకు రుచికరమైన శుచి, శుభ్రతతో కూడిన నాణ్యమైన లడ్డూను అందజేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ ఈఓ సాగర్‌బాబు, ఏఈఓలు రవీంద్రబాబు, హరిమాధవరెడ్డి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి - చిత్తూరు

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త





## పవిత్రంగా అంకురార్పణ

తిరుమల. ఆగస్ట్ 4ప్రభాతవార్తప్రతినిధి:



వైఖానస ఆగమోక్తంగా ఆలయం లోపల సంపంగి ప్రాకారంలో మూడు రోజులు జరిగే పవిత్రోత్స వాలకు సోమవారం రాత్రి అంకురార్పణ శాస్త్రోక్తంగా నిర్వహించారు. శ్రీవారి సేనాధిపతి శ్రీవిశ్వక్సేనులు ఆలయా నికి నైరుతుమూలలో వున్న వసంత మండపానికి ఛత్రఛామర మంగళ వాయిద్యాలతో చేరుకున్నారు. అక్కడ ఆలయ అర్చకులు పుణ్యాహవచనం, భూమిపూజ తదితరాలు నిర్వహించి పుట్టమనున్న సేకరించి మృత్స ంగ్రహణంచేశారు. ఈ కార్యక్రమాల్లో టిటిడి అదనపుఈఓ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఈఓ లోకనాథం, ఆలయపేష్కార్ రామకృష్ణ, ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, అర్చకులు పాల్గొన్నారు.

# పదేళ్ళ ప్రస్థానం : పరిశోధనల్లో అగ్రస్థానం

## నేడు పదవ వార్షికోత్సవం: 6వ స్నాతకోత్సవం

## తిరుపతి ఐసర్‌లో విద్యార్థుల సంబరాలు - ఆధ్యాపకుల ఆనందోత్సాహం



.ఐసర్‌లో కోలిజియం



పరిశోధనా ల్యాబ్

శ్రీకాళహస్తి, ఆగస్ట్ 4ప్రభాతవార్తప్రతినిధి:

శ్రీకాళహస్తికి సమీపంలో వెలసిన తిరుపతి ఐసర్ పదవ వార్షికోత్స వం, ఆరవ స్నాతకోత్స వానికి సిద్ధమౌతుంది. ఇందుకు వారం రోజులుగా డైరెక్టర్ ప్రొఫెసర్ సంతాను భట్టాచార్య సారధ్యంలో వారి టీం రేయింబవళ్ళు ముస్తాబు చేస్తు న్నారు. ఈ విద్యాసంవత్స రం వివిధ ప్రోగ్రామ్స్‌లో పట్టభద్రులైన వారికి పట్టాలు బహూకరించనున్నారు. పిహెచ్‌డి 22 మందికి ఐపిహెచ్‌డి 8మందికి ఎంఎస్ 3కి, బియస్-ఎంఎస్‌లో 141మందికి ప్రొఫెషనల్ మాస్టర్స్‌లో 69 మందికి బియస్ 6, బియస్‌సి 6 మందికి పట్టాలు అందించనున్నారు. 2015లో బియస్-ఎంఎస్‌కోర్సుతో ప్రారంభమైన ఐసర్ దశల వారిగా అభివృద్ధి చెందుతూ ప్రస్తుతం పిహెచ్‌డి, రెగ్యూలర్ పిహెచ్‌డి, పోస్ట్ డాక్టరల్ రీసెర్చ్ ఫెలో షిప్, కోర్సు లకు నిలయం గా అభివృద్ధి చెందింది. ఈ ఏడాది నుంచి కొత్త రెండుకోర్సు లను ప్రతిష్టాత్మకంగా ప్రారంభించనుంది. అవి ఎంఎస్ రిసెర్చ్ బియస్ ఇన్ ఎకనామిక్ మరియు స్టాటిస్టకల్ సైన్స్ (బిస్-ఇఎస్ఎస్)లకు శ్రీకారం చుట్టారు.

### ఎన్నో విజయాలు: ఎన్నో పరిశోధనలు:

తిరుపతి ఐసర్ తన పదేళ్ళ ప్రస్తానంలో ఎన్నో విజయాలు సాధిం చింది. ఎన్నో పరిశోధనలతో ముందడుగు వేస్తుంది. దేశంలోని 7 ఐసర్‌లలో గుర్తింపు తెచ్చుకుంది. విద్యార్థులు, అధ్యాపకులు కలసి 210 పరిశోధనావ్యాసాలు అంతర్జాతీయ స్థాయిలో జర్నల్స్ లో ప్రచురించారు. ప్రస్తుతం-హెచ్ ఇండెక్స్ 57కాగా మొత్తం సైటేషన్స్ సంఖ్య 17-256.2024-2025 సంవత్స రంలో బాహ్య పరిశోధనా నిధులు రూ.29.43కోట్లు నమో దైంది. ఈ విద్యాసంస్థలో చదువుకుంటున్న విద్యార్థులు డాడ్- వైస్, హార్డింగ్ డిస్టింగిష్ ప్రోస్తు గ్రాడ్యుయేట్ స్కాలర్ షిప్‌లు, కావిండిష్ స్కాలర్‌షిప్ 2025, ఖోరానా ఫెలోషిప్ వంటి ప్రతిష్టాత్మక స్కాలర్ షిప్‌లను పొంది విద్యాసంస్థ ప్రపంచాన్ని మరచిపోతారు. ఆహ్లాదకర వాతావరణం ఇంటి మీద బెంగను మ రచిపోయే ఆహ్లాదకర వాతావరణం. విద్యతో పాటు సంప్రదాయా లు, సంస్కృతి ఆరోగ్యం, ఆటలు, పాటలు, సామాజిక అంశాలు అందమైన పార్కులు, మనస్సు ను ఆకట్టుకునే కొలనులు,



జిమ్‌లు, ఇండోర్ స్టేడియంలు, స్నేహితులతో కలసి గడపటానికి దుకాణాలు ఎన్నో ఆకర్షణలను తీర్చిదిద్దారు. విద్యార్థులకు అత్యాధు నిక బస సదుపాయాలు, ఉపాధ్యాయులకు ప్రత్యేక ఆపార్టుమెంట్లు అందులో సకల సదుపాయాలు కల్పించారు. కోట్ల రూపాయలతో విద్యార్థులకు ఆటల్లో ఆసక్తి కల్పించటానికి ఇండోర్ స్పోర్ట్స్ అరేనా, శరీరధారుడ్యాన్ని కల్పించుటకు జిమ్నేషియం, రిక్రిరేషన్ గదులు ప్రత్యేక ఆకర్షణగా ఉంది. ఇక విద్యార్థి క్లబ్‌లు, సాంస్కృక, శాస్త్రీయ కార్యకలాపాలు ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఇంటర్ ఐసర్ స్పోర్ట్స్ మీట్‌ను ఏర్పాటు చేసిన ఐసర్ రూ. 9కోట్లతో క్రికెట్ స్టేడియంను మల్టిపర్పస్‌గా తీర్చి దిద్దుతున్నారు. ఏ క్రీడలు అయినా నిర్వహించుకునే రీతిలో ఫ్లడ్‌లైట్లు ఏర్పాటు చేసారు. ఈ కళాశాల మనుగడను తీర్చి దిద్దటంలో డైరెక్టర్ శాంతాను భట్టాచార్య, రిజిస్ట్రార్ ఇంద్రప్రీత్ సింగ్ కోహ్లి హిమాంశుశేఖర్, రమేష్‌ధమర్ల, భానుశ్రీ, శ్రీకాంతవర్మల పర్యవేక్షణలో ఐసర్ జాతీయ స్థాయిలో తీర్చి దిద్దుకొనుటకు ముందుకు సాగుతున్నారు. ఒక సారి ఈ క్యాంపస్‌ను దర్శించాల్సి ందే.

### ప్రతి ఉపాధ్యాయుడు

## ప్రతి ఏడాది ఓ చెట్టు నాటాలి!

### ఒడిసా గవర్నర్ కంభం పాటి హరిబాబు



శ్రీకాళహస్తి, ఆగస్టు 4 ప్రభాతవార్త

ప్రతి ఉపాధ్యాయుడు ప్రతి ఏడాది ఒక చెట్టునాటితే పర్యావరణాన్ని రక్షించిన వారౌతామని ఒడిసా గవర్నర్ కంభం పాటి హరిబాబు అన్నారు. సోమవారం ఆయన కేంద్ర ప్రభుత్వ ఉన్నత విద్యాసంస్థలైన తిరుపతి ఐఐటి, తిరుపతి ఐసర్‌లలో పర్యటించారు. ఈ సందర్భంగా ఐఐటిలో పర్యటించినపుడు ఆయనకు డైరెక్టర్ ప్రొఫెసర్ సత్యనారాయణ వారి సిబ్బంది ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పదేళ్ళప్రస్తానంలో ఐఐటి సాధించిన ప్రగతిని వివరించారు. ఎన్నో సంచలనాలను సాధించామంటూ వివరించారు. ఈ సందర్భంగా గవర్నర్ టాటా విన్నోవేషన్ హబ్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా గవర్నర్ హరిబాబు మాట్లాడుతూ తాను బిజెపి జాతీయ అధ్యక్షుడగా ఎంపిగా ఉన్నపుడు రాష్ట్ర విభజన సందర్భంగా అందించిన వెసులుబాట్లలో ఉన్నత విద్యాసంస్థలు మంజూరు కాగా ఆంధ్ర ప్రదేశ్‌కు కేటాయించామన్నారు. తన హయాంలో మంజూరు చేసిన విద్యాసంస్థలు సాధిస్తున్న ప్రగతిని గమనిస్తుంటే ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఎడియస్‌టి స్థాపించిన హబ్‌ను పరిశీలించి సూచనలు చేసారు. మొక్కల కార్బన్ డేటింగ్‌కు సంబంధించి సమీక్షలో వివరించారు. దేశంలోని ఇతర రాష్ట్రాలోని ఉన్నత విద్యాసంస్థలను సందర్శిస్తూ వాటి అభివృద్ధిని గమనిస్తున్నామని వివరించారు. గవర్నర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ శుభం పాల్గొన్నారు. ఒడిసా గవర్నర్ కంభం పాటి హరిబాబు తన సతీమణితో ఐసర్ విద్యాసంస్తలను సందర్శించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ భట్టాచార్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో గవర్నర్ మాట్లాడుతూ త్రినేత్ర విద్యాసంస్థలు రూపొందించిన పర్యావరణ పరిరక్షణను పరిశీలించి అభినందించారు. సమావేశం ఆడిటోరియంలో ఏర్పాటు చేసారు. సమావేశానికి రిజిస్ట్రార్ ఇంద్రప్రీత్ కోహ్లి సింగ్ సారధ్యంలో గౌరవ స్వాగతం పలికారు. డైరెక్టర్ భట్టాచార్య, ఆకడమిక్ డీన్ మరియు విభాగాధిపతులతో సమావేశం అయ్యారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి





చంద్రగిరి, ఆగస్టు 4 ప్రభాతవార్త:

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మృతి చెందిన సంఘటన సోమవారం పనపాకం పంచాయతీ, జక్కలవారిపల్లి వద్ద చోటు చేసుకున్నది. బంగారు పాళ్యం మండలం, తంభుగానిపల్లి గ్రామానికి చెందిన గడ్డం హరీష్ నాయుడు (27) ప్రైవేట్ డ్రైవర్ గా పనిచేస్తున్నాడు. అదే గ్రామానికి చెందిన కొల్లా పరం దామ్ (33) ఏ.రంగంపేట సమీపంలోని ఓ ప్రైవేటు కళాశాలలో డేటా ఎంట్రీ ఆపరేటర్ గా పనిచేస్తు న్నాడు. ఇద్దరూ సొంతూరు నుండి తిరిగి ద్విచక్ర వాహనంపై వస్తుండగా జక్కలవారిపల్లి వద్ద లారీని ఢీకొని అక్కడికక్కడే మరణించారు. దీంతో ఈ మార్గంలో ట్రాఫిక్ స్తంభించగా హైవే పెట్రోలింగ్ సిబ్బంది, పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను తొలగించి, ట్రాఫిక్ ను క్రమబద్ధం చేశారు.

### సామాజిక ఔన్నత్యాన్ని పెంచడమే

## భాష్యోత్సవ లక్ష్యం



తిరుపతి విద్య ఆగస్టు 4 ప్రభాత్యవార్త

సామాజనిక ఔన్నత్యాన్ని పెంచడమే భాష్యోత్స వ జాతీయ సదుస్సు లక్ష్యమని వక్తలు పేర్కొన్నారు. జాతీయ సంస్కృత వర్సి టీలో ఏర్పాటు చేసిన అక్షర పురుషోత్తమ మండపం నుంచి జాతీయ సద స్సు ప్రాంగణం వరకు అతిథులు శోభాయాత్ర నిర్వ హించారు. అనంతరం వర్సి టీలో మూడు రోజుల పాటు కొనసాగనున్న బాష్యోత్స వ సదుస్సు రెం డవ రోజు చెలికాలని అన్నారావు మందిరంలో ముఖ్యఅతిథుల చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఆన్లైన్ ద్వారా కంచి కామకోటి పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామి పాల్గొన్ని ప్రస్థాన త్రయ బాష్యంపై మాటా ్లడారు. ఢిల్లీకి చెందిన స్వామి నారాయణ సంప్ర దాయ అక్షరధామ్ అధ్యక్షులు సాధు భద్రేశ దాస్ స్వామి, యూజీసీ వైస్ ఛైర్మన్ ప్రొఫెసర్ దీపక్ కుమార్ శ్రీవాత్స వ్, వీసీ జీఎస్ఆర్ కృష్ణమూర్తి, ఢిల్లీ లాల్ బహుదూర్ శాస్త్రి సంస్క ృత వర్సి టీ వీసీ మురళి మనోహర్ పాఠక్ సదస్సు నుద్దేశించి మాట్లాడారు. వారు సంస్క ృతం భాషతో పాటు ఇతర భాషలలోని ప్రస్థాన త్రయం గొప్పతనాన్ని వివరించారు. మానవుడు సమాజంలో ఎలా నడుచు కోవాలి, సమాజంలో మానవుని జీవన విధానంపై చర్చించారు. ఈ సదస్సు లో ఎస్వీ వేదిక్ వర్సి టీ వీసీ రాణిసదాశివమూర్తి, గుజరాత్లోని సోమనాథ్ సంస్క ృత వర్సి టీ వీసీ సుఖాంత్ కుమార్ సేనాపతి, ప్రొఫెసర్ సచ్చిదానంద మిశ్రా, మాజీ వీసీ హరేకృష్ణ శథపతి, ఉత్కల పీఠం డైరెక్టర్ డాక్టర్ జ్ఞానరంజన్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### ఆరిమేని గంగమ్మ అమ్మవారి

## ఆలయ కుంభాభిషేకం

### పాల్గొన్న వైద్యశాఖామంత్రి సత్యకుమార్‌యాదవ్



ప్రసంగిస్తున్న ఆరోగ్యశాఖామంత్రి సత్యకుమార్‌యాదవ్, హాజరైన మహిళలు

కార్వేటినగరం, ఆగస్టు 4 ప్రభాతవార్త:

కార్వేటినగరం మండలం కేశవకుప్పం పంచాయితి పరిధిలోని పసలవానిమిట్ట గ్రామంలో వెలసియున్న ఆరిమేని గంగమ్మ అమ్మవారికి రాష్ట్ర వైద్యశాఖామాత్యులు సత్యకుమార్‌యాదవ్, జి.డి నెల్లూరు నియోజకవర్గ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ డా. వి.యం. థామస్ ఆధ్వర్యంలో ఘనంగా కుంభాభిషేకం నిర్వహించారు. శ్రీఆరిమేని గంగమ్మ విగ్రహప్రతిష్ట కార్యక్రమం వేద మంత్రోచ్చారణలతో గ్రామస్తుల సమ క్షంలో జరిగింది. కుంభాభిషేకానికి అధికసంఖ్యలో మహిళలు రావడం విశేషం. అనంతరం మండలంలోని ఈడిగపల్లి గ్రామంలో విలేజ్‌హెల్త్ సెంటర్‌ను మంత్రి ప్రారంభోత్స వ చేయడం జరిగింది. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో త్వరలో వంద ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు నిర్మించడానికి 194కోట్లు నిధులు మంజూరు చేసి ఆర్‌అండ్‌బి శాఖ ఆధ్వర్యంలో నిర్మాణకార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని మంత్రి తెలిపారు. విలేజ్ హెల్త్ క్లీనిక్ భవనాన్ని 20.80లక్షలతో నిర్మించారన్నారు. వైద్యులు దేవునితో సమానం అంటారన్నారు. రోగులకు సక్రమంగా వైద్యం అందేలా చూడాలన్నారు. గ్రామాల్లో మురుగునీరు నిల్వ కాకుండా చూడాలని, దోమ నివారణకు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలన్నారు. వ్యాధులు ప్రబలకుండా చూడాలన్నారు. రాష్ట్రవైద్య ఆరోగ్యశాఖామంత్రి సత్యకుమార్‌యాదవ్‌కు నగరి ఆర్డీఓ అనుపమ పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. కార్యక్రమంలో జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారి సుధారాణి, నాయకులు పొన్నా యుగంధర్, శోభన్‌బాబు, రాఘవ, జయశంకర్‌నాయుడు, చిట్టిబాబు, జనార్దన్ రాజు, నాగేశ్వరరాజు, యువరాజు, చెంగల్‌రాయల్‌యాదవ్, హేమంత్‌రెడ్డి, రాజేంద్రరెడ్డి, రవియాదవ్, రవిరాజు, ధనంజయవర్మ, అంబరీష్‌రాజు, వైద్యబృందం, కార్యకర్తలు, గ్రామస్థులు, మహిళలు పాల్గొన్నారు.

### నాబార్డ్ నిధులపై

## పార్లమెంటులో తిరుపతి ఎంపీ గురుమూర్తి

వెంకటగిరి, ఆగస్టు 4, ప్రభాతవార్త




రాష్ట్రాలలో మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం నాబార్డ్ ద్వారా కేటాయించిన నిధుల వివరాలు తెలపాలని తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి లోక్‌సభలో కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. నిధుల కేటాయింపులో ఏటేటా తగ్గుదల ఉందా, ఇతర రాష్ట్రాలతో పోల్చితే ఆంధ్రప్రదేశ్‌కు నాబార్డ్ సహాయం ఎంత మేరకు ఉంది, రాష్ట్రం నుంచి పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టుల సంఖ్య ఎంత, వాటి విషయంలో కేంద్రం తీసుకున్న చర్యలు ఏమిటి, నాబార్డ్ మద్దతుతో రైతులకు రుణాల అందుబాటులో మార్పులు వచ్చాయా, అసంఘటిత రుణాలపై ఆధారపడటం తగ్గిందా, నిధుల సమాన పంపిణీకి తీసుకున్న చర్యలేంటి, రైతు ఉత్పత్తిదారుల సంఘాల బలోపేతానికి కేంద్రం చేపట్టిన కొత్త కార్యక్రమాలేమైనా ఉన్నాయా అనే అంశాలపై ఎంపీ గురుమూర్తి కేంద్రాన్ని వివరణ కోరారు. ఈ ప్రశ్నకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సభలో సమాధానం ఇచ్చారు. గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధి నిధి ద్వారా 2022-23 నుండి 2024-25 మధ్య కాలంలో ఆంధ్రప్రదేశ్‌కు రూ.7,041 కోట్లు మంజూరు చేసి రూ.4,700 కోట్లు విడుదల చేశామని తెలిపారు. ఇదే సమయంలో ఇతర నిధుల రూపేణా రూ. 2,431 కోట్లు మంజూరు చేసి రూ.285 కోట్లు విడుదల చేయడం జరిగిందని స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి నాబార్డు వద్ద ఎలాంటి ప్రతిపాదనలు పెండింగ్‌లో లేవని తెలిపారు. నాబార్డు మౌలిక సదుపాయాల ద్వారా రైతులకు రుణాలు లభ్యత మెరుగుపడి అసంఘటిత రుణాలపై ఆధారపడటం తగ్గించిందని తెలిపారు. ఎన్ఏఎఫ్ఐఎస్ 2021 - 22 సర్వే ప్రకారం వ్యవసాయ ఆదారిత కుటుంబాల్లో సంస్థాగత రుణం పొందుతున్న వారి 60 శాతం (2016 - 17) నుండి 75 శాతం (2021 - 22) నికి పెరిగిందని అని తెలియజేశారు. గ్రామీణ జనాభా, మౌలిక వసతులు వంటి వాటి ఆధారంగా నిధులు సమానంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రాల ప్రతిపాదనలను నాబార్డు సమయానికి పరిశీలించి నిధులు విడుదల చేస్తోందని పేర్కొన్నారు. రైతు ఉత్పత్తిదారుల సంస్థలు (ఎఫ్ పి ఓ)ల గురించి వివరిస్తూ ఇప్పటివరకు 6,215 ఎఫ్ పి ఓలకు నాబార్డ్ ద్వారా ప్రోత్సా హకాలు అందించినట్లు తెలిపారు. మార్కెట్ లింకేజెస్, శిక్షణ, ఫైనాన్షియల్ లిటరసీ తదితర రంగాల్లో సహాయన్ని అందించినట్లు పేర్కొన్నారు.

## సమస్యను చెప్పినా పట్టించుకోరా!

### - ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక సమీపంలో ఓ రైతు ఆత్మహత్యాయత్నం

చిత్తూరు, ఆగస్టు 4 ప్రభాతవార్త:

తనకు చెందిన 2 ఎకరాల భూమిని తమ గ్రామంలోని ఓ వ్యక్తి దౌర్జన్యంగా ఆక్రమించుకుని సాగు చేస్తుండటం, ఈ విషయంపై విచారించి తనకు న్యాయం చేయాలని పలుమార్లు మండల స్థాయి నుండి జిల్లా స్థాయి అధికారులకు కలిసి విన్నవించిన ఓ రైతుకు న్యాయం జరుగకపోవడంతో సోమవారం కలెక్టరేట్‌లోని నూతన సమావేశభవనంలో కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక సమీపంలో ఓ రైతు పురుగుల మందు సేవించి ఆత్మహత్యాయత్నంకు పాల్పడిన సంఘటన సంచలనం కల్గించింది. ఓ వైపు కలెక్టర్ సుమిత్‌కుమార్‌తో పాటు జాయింట్ కలెక్టర్ జి. విద్యాధరి, ట్రైనీ కలెక్టర్, డిఆర్‌ఓ తదితర జిల్లా స్థాయి అధికారులు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంకు హాజరై ప్రజల నుండి సమస్యలపై వినతులు స్వీకరించి వాటిని పరిష్కరించడానికి చర్యలకు ఉపక్రమిస్తున్న నేపథ్యంలో వేదికకు సమీపంలోనే ఓ వైపు తాను సమస్యను ఎన్ని మార్లు విన్నవించుకున్నా తనకు న్యాయం జరుగలేదని ఆత్మహత్యా యత్నంకు పాల్పడ్డాడు. వి.కోట మండలానికి చెందిన చౌడప్ప అనే రైతు సోమవారం తన భార్యతో కలిసి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు వచ్చి తన సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరిం చేలా చర్యలు తీసుకొనేలా చేయాలని వచ్చాడు. అయితే అక్కడికి



వచ్చిన చౌడప్పకు తాను ఈ సమస్యపై ఇది వరకే తహసిల్దారు, అర్డీఓ కార్యాలయాల చుట్టూ ప్రదిక్షిణలు చేసి వుండటం, అక్కడి నుండి కలెక్టరేట్‌కు సైతం వచ్చి సమస్యను పరిష్కరించాలని వినతిపత్రం ఇచ్చివుండటం అయితే క్షేత్ర స్థాయి అధికారులు తన సమస్యను పట్టించుకోకపోవడంతో రైతు చౌడప్పకు జీవితంపై విరక్తి కల్గించింది. దీంతో చౌడప్ప అక్కడే పురుగుల మందు సేవించి ఆత్మహత్యాయత్నంకు పాల్పడ్డాడు. అక్కడే వున్న చౌడప్ప భార్య ఈ సంఘటన చూసి కన్నీటి పర్యంతమై తమకు చెందిన 2 ఎకరాల భూమిని తమ గ్రామానికే చెందిన ఒక వ్యక్తి ఆక్రమించుకున్నాడని, ఈ విషయంపై తనకు న్యాయం చేయాలని ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు వచ్చి అర్జీలు ఇవ్వడం జరిగిందన్నారు. చిత్తూరు కలెక్టరేట్‌లో కలెక్టర్ సమస్యను పరిష్కరిస్తామని తమకు హామీ ఇస్తారని, అయితే క్షేత్ర స్థాయిలో అధికారులు తమ సమస్యను పట్టించుకోవడం లేదని ఆమె రోదించారు.

## రైతును నట్టేట ముంచిన కూటమి ప్రభుత్వం

### అన్నదాతకు విత్తనాలు, ఎరువులు పంపిణీ చేయాలని కలెక్టర్‌కు వైకాపా నాయకులు వినతి

చిత్తూరు, ఆగస్టు 4 ప్రభాతవార్త:

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది రోజులకే రైతు నట్టేట మునిగాడని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సునీల్, చిత్తూరు నియోజకవర్గ వైకాపా ఇన్‌ఛార్జీ ఎంసి విజయానందరెడ్డిలు ధ్వజమెత్తారు. రైతులకు సకా లంలో ఎరువులు సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం చిత్తూరు పార్లమెంటు వైకాపా పరిశీలకులు రాజశేఖర్‌రెడ్డి, చిత్తూరు అసెంబ్లీ నియో జకవర్గ వైకాపా ఇన్‌ఛార్జీ ఎంసి విజయానందరెడ్డి, పూతలపట్టు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సునీల్‌కుమార్, ఎమ్మెల్సీ, కుప్పం నియోజకవర్గ వైకాపా ఇన్‌ఛార్జీ భరత్, మాజీ జడ్పీ ఛైర్మన్ కుమార్‌రాజాలు కలెక్టర్ సుమిత్‌కుమార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికలకు ముందు రైతు సంక్షేమం కోసం అది చేస్తాం ఇది చేస్తామని హామీలు ఇచ్చిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం రైతును రోడ్డున పడవేశారని విమర్శించారు. వైకాపా ప్రభుత్వం రైతుల పంట సాగుకు ఆర్థిక సహాయం అందించడానికి అమలు చేసిన రైతు భరోసా పథకంను ఇప్పటి ప్రస్తుతం పేరు మార్చి రైతుల జాబితాను కుదించి వేసిందని ఆరోపించారు. రైతులకు కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన రూ.2 వేలు మాత్రమే జమ అ య్యాయని రాష్ట్ర ప్రభుత్వం వాటి రూ.5 వేలు ఇప్పటికి జమ కాలేదని ఆరో పించారు. రైతు నాయకులు కృష్ణారెడ్డి, రాష్ట్ర మొదలియార్ విభాగ అధ్యక్షులు జ్ఞాన జగదీష్, ఎంప్లాయిస్ అండ్ పెన్షనర్స్ విభాగ రాష్ట్ర ఉపాధ్యక్షులు విజయసింహారెడ్డి, రాష్ట్ర మహిళా విభాగ జనరల్ సెక్రటరీ గాయత్రిదేవి, పూతలపట్టు మండల కన్వీనర్ శ్రీకాంత్‌రెడ్డి, ఐరాల మండల కన్వీనర్ బుజ్జిరెడ్డి, తవణంపల్లి మండల కన్వీనర్ హరిరెడ్డి పాల్గొన్నారు.

## కుప్పానికి నెలాఖరులో హంద్రీ-నీవా జలాలు : కంచర్ల శ్రీకాంత్

రామకుప్పం, ఆగస్టు 4 ప్రభాతవార్త

సిఎం చంద్రబాబునాయుడు చొరవతో ఈనెలాఖరులో కుప్పానికి శ్రీశైలం నుంచి కృష్ణాజలాలు రానున్నాయని ప్రభుత్వ విప్, కడ పిఎసి ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం పేర్కొన్నారు. సోమవారం రామకుప్పంలో పలువురు లబ్దిదారులకు సిఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ 2019లోనే హం ద్రీ-నీవా పనులు 87శాతం పూర్తయినా అనంతరం వచ్చిన వైకాపా ప్రభుత్వం మిగతా 13శాతం పనులు పూర్తిచేయలేకపోయిందన్నారు. ఎన్నికల వేళ సెట్టింగ్‌లు వేసి మాజీ సిఎం జగన్ నీటిని విడుదల చేసిన మరుసటి రోజే నీళ్ల ఇంకిపోయాయ న్నారు. రామకుప్పం ప్రాంతంలో ఎయిర్‌పోర్ట్ నిర్మాణంతో ఈ ప్రాంత రైతులు, ప్రజలు మరింత ఆర్థిక అభివృద్ధి చెందుతారన్నారు. అనంతరం మణీంద్రం ఎంపిటిసి అభ్యర్థి అరుణ జ్ఞానశేఖర్‌కు పార్టీ బి.ఫారం అందించారు.



కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు ఆనందరెడ్డి, నేతలు నరసింహులు, ఆంజనేయరెడ్డి, చలపతి, చిన్నికృష్ణ, రఫీ, సురేష్, నందారెడ్డి, చంద్రారెడ్డి, రాజ్‌కుమార్, డా॥ వెంకటేష్, సత్యేంద్రశేఖర్, గంట్లప్పగౌడు, గుర్రప్ప, ఆదిల్, జనసేన నేతలు సురేష్, హరీష్, అంజప్ప పాల్గొన్నారు.

## బిజెపీ అధ్యక్షుడు మాధవ్ పర్యటనను విజయవంతం చేయాలి



కాణిపాకం, ఆగస్టు 4 ప్రభాతవార్త: రాష్ట్ర బిజెపీ నూతన అధ్యక్షుడు పివిఎన్.మాధవ్ పర్యటనను విజయవంతం చేయాలని ఆపార్టీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఎం.కుమార్ అన్నారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు జగదీశ్వరనాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ జిల్లా పర్యటనపై మండల పార్టీ అధ్యక్షుడు పి.సునీల్‌కుమార్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఎం.కుమార్, జిల్లా కార్యదర్శి జయచంద్రారెడ్డిల ఆధ్వర్యంలో సోమవారం మండల కమిటీ సమావేశం జరిగింది. త్వరలో జరుగనున్న రాష్ట్ర అధ్యక్షుడి పర్యటనను విజయవంతం చేయాలని వారు తెలిపారు. ఈకార్యక్రమంలో జిలాల్ల కార్యవర్గ సభ్యులు సోప్ప చలపతినాయుడు,మండల ప్రధాన కార్యదర్శి అశోక్, మండల ఉపాధ్యక్షులు మోహన్‌రెడ్డి, చిట్టిబాబు, పరదేశి, ప్రకాష్, శేఖర్, గిరి,వీరాస్వామినాయుడు, త్యాగరాజులు నాయుడు ఈశ్వరయ్య, మునీంద్రాచ్చారి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అభయ భవిత ఫౌండేషన్ చేయూత

పెనుమూరు, ఆగస్టు 4 ప్రభాతవార్త: పాఠశాల, కళాశాల విద్యార్థులకు అభయ భవిత ఫౌండేషన్ చేయూత నిచ్చి వారిని చైతన్యవంతులను చేస్తోందని ఉపరాష్ట్రపతి అవార్డు గ్రహీత, ప్రముఖ కవి పసిఫల హరికృష్ణారెడ్డి అన్నారు. ఉగ్రాణంపల్లి పాఠశాలలో సోమవారం



అభయ భవిత కార్యక్రమం నిర్వహించారు. హాజరైన హరికృష్ణారెడ్డి మాట్లాడుతూ ఆడపిల్లలు తమను తాము సంరక్షించుకోవడానికి, స్వీయ రక్షణకు పది సూత్రాలను దశ మంత్రాలను అవగాహన చేసుకోవాలన్నారు. అనంతరం అభయ భవిత ఫౌండేషన్ క్యాలెండర్లు, పోస్టర్లు ఆవిష్కరించి విద్యార్థులు, ఉపాధ్యాయులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ శ్రీదేవి, ఉపాధ్యాయులు పార్థసారథి, మురళీ, ఉమామహేశ్వర్‌రెడ్డి, సురేష్, రమేష్, లక్ష్మీ, దీప తదితరులు పాల్గొన్నారు.

## రేపు మద్యం కేసుల్లో సీజ్ చేసిన వాహనాల బహిరంగవేలం

తవణంపల్లె, ఆగస్టు 4 ప్రభాతవార్త: మండలంలో వివిధ మద్యం కేసుల్లో పట్టుబడిన వాహనాలను ఈనెల 6న బహిరంగ వేలం వేయనున్నట్లు స్థానిక ఎస్సై చిరంజీవి తెలిపారు. ఈమేరకు వివిధ ఎక్సైజు కేసుల్లో పట్టుబడి సీజ్ చేసిన ఈచర్ లారీ, ఒక కారు, ఏడు మోటారు సైకిళ్ళను ఈనెల 6న ఎక్సైజు ఏఈఎస్ ఆధ్వర్యంలో వేలం వేయనున్నట్లు తెలిపారు. వేలంలో పాల్గొన దలచిన వ్యక్తులు ఉదయం 10 గంటలకు నిర్ణీత రుసుమును చెల్లించి వేలములో పాల్గొనాలని తెలిపారు. పూర్తి వివరాలకు పోలీస్‌స్టేషన్‌లో సం ప్రదించాలని ఎస్సై చిరంజీవి తెలిపారు.

## ఘనంగా పుణ్యసముద్రంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు

తవణంపల్లె, ఆగస్టు 4 ప్రభాతవార్త: మండలంలోని పుణ్యసముద్రం అంగన్‌వాడీ కేంద్రంలో ప్రపంచ తల్లిపాల వారోత్స వాలను ఘనంగా నిర్వహించారు. మండల వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఈకార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ ప్రియాంక మాట్లాడుతూ తల్లి ముర్రుపాలు ఆవశ్యకత గురించి వివరిస్తూ పుట్టిన గంటలోపై బిడ్డకు తల్లిపాలు తాగించాలన్నారు. తల్లి ముర్రుపాలు పుట్టిన బిడ్డకు మొదటి టీకా లాంటిదని తెలిపారు. అలాగే పౌష్టికాహారం గురించి గర్భిణిలు, బాలింతలకు వివరించాలని సూచించారు.ఈకార్యక్రమంలో పీహెచ్ఎన్ జీవకళ, ఆరోగ్య కార్యకర్త గోపీ, ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్‌ఎంలు, ఆశా వర్కర్లు, గర్భిణిలు, బాలింతలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు బ్రహ్మోత్సవాల ఏర్పాట్లుపై సమన్వయ కమిటి సమావేశం

కాణిపాకం, ఆగస్టు 4 ప్రభాతవార్త: సత్య ప్రమాణాలకు నెలవైన కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారి దేవస్థానంలో జరుగనున్న 2025 స్వామివారి వార్షిక బ్రహ్మోత్స వాల సందర్భంగా చేపట్టవలసిన ఏర్పాట్లుపై మంగళవారం వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, ఉభయదారులతో సమన్వయ కమిటి సమావేశం నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ కె.పెంచల కిషోర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ మరియు పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్‌ల ఆధ్వర్యంలో స్థానిక ఈఓ కార్యాలయం సమావేశ మందిరంలో ఈనెల 5న ఉదయం 10 గంటలకు జరిగే సమావేశానికి వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు తప్పక హాజరు కావాలని కోరారు.

## శివాలయానికి రూ.లక్ష విరాళం

పలమనేరు టౌన్,ఆగస్టు 4,ప్రభాతవార్త: పలమనేరు పట్టణంలోని శ్రీ కాశీవిశ్వేశ్వర స్వామి ఆలయానికి విశ్రాంత ఉపాధ్యాయురాలు సోమవారం రూ.లక్ష విరాళంగా అందించారు.పట్టణంలోని కప్పల వీరాస్వామి వీధికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయురాలు సరోజమ్మ ఆలయంలో నూతన గాలిగోపురం నిర్మాణానికి రూ.లక్షను ఎండోమెంట్ మరియు ఆలయ తాత్కాలిక కమిటీ సభ్యులకు అందించారు.



## గెస్ట్ లెక్చరర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

పలమనేరు,ఆగస్టు 4,ప్రభాతవార్త: పలమనేరు ప్రభుత్వం డిగ్రీ కళాశాలలో గెస్ట్ లెక్చరర్ పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానిస్తునట్లు కళాశాల ప్రిన్సిపల్ డా.వెంకటేసులు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు.స్థానిక కళాశాలలో రసాయనశాస్త్రం(కెమిస్ట్రీ) సంబంధించి అధ్యాపక పోస్టులు ఖాళీగా ఉన్నట్లు ఆసక్తి గల వారు ఆగస్టు 11 లోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.పీజీ,యూజీ సిట్,ఏపి సెట్ విద్యార్హత ఉన్న వారు అర్హులని,పిహెచ్‌డీ చేసిన వారికి ప్రాధాన్యత ఉంటుందని ఆయన తెలిపారు.వివరాలకు 9490738070కు సంప్రదించాలని సూచించారు.

## ప్రలోభాలు ఒత్తిడులకు తలొగ్గి వైకాపా చేరా : కుమార్‌రాజు



చౌడేపల్లి, ఆగస్టు 4 ప్రభాతవార్త పంచాయతీలోని వైకాపా వారి ప్రలోభాలు, ఒత్తిడులకు లోనై వైకాపాలో చేరానని, ఊపిరున్నంత కాలం తేదేపాలోనే కొనసాగుతానని కొండూరు కుమార్ రాజు అన్నారు. తన తండ్రి శ్రీధర్‌రాజు నుంచి తేదేపాలో ఊహ తెలిసినప్పటి నుంచి పనిచేస్తున్నానన్నారు. అయితే కొందరి మోసపూరిత మాటల వల్ల వైకాపాలో చేరానన్నారు. తనతప్పు తెలుసుకొని మండల తేదేపా అధ్యక్షుడు గువ్వల రమేష్‌రెడ్డి(చిట్టి) ఆధ్వర్యంలో తేదేపాలో చేరుతున్నట్లు ఆయన ప్రకటించారు. సీనియర్ నాయకులు పురుషోత్తమ్‌రాజు, లక్ష్మణరాజు(పతిరాజు), మాదిరాజు ప్రదీప్‌రాజు, శ్రీధర్‌రాజు(గిరిరాజు), శంకరరాజు, పవన్‌కుమార్, అర్జున్‌రాయల్ తదితరులు పాల్గొన్నారు.

## దళిత రైతు భూమిని ఆక్రమించారంటూ నిరసన

చౌడేపల్లి, ఆగస్టు 4 ప్రభాతవార్త దళిత రైతు భూమిని కొందరు పెత్తందార్లు ఆక్రమించారనీ, వారినుంచి విడిపించాలని కోరుతూ మాలమహానాడు ఆధ్వర్యంలో స్థానిక మండల పరిపాలనా భవనం ముందు నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎంఎంనాడు రాష్ట్ర అధ్యక్షుడు యమలా సుదర్శనం ప్రసంగిస్తూ మండలంలోని దిగువపల్లి పంచాయతీ అప్పినేపల్లికి చెందిన చిన్నరెడ్డెప్పకు 1980లో ప్రభుత్వం 1.36ఎకరాల వ్యవసాయ భూమిని ఇచ్చిందన్నారు. ఆ భూమిలో ఎస్సీ కార్పోరేషన్ ద్వారా మామిడి చెట్లు పెట్టుకొని రైతు జీవిస్తున్నాడనీ, ఫలసాయంలో నష్టాలు రావడంతో కూలీ పనుల కోసం రైతు కుటుంబం బెంగళూరుకు వెళ్ళిందన్నారు. ఇదే అదునుగా భావించిన కొందరు భూస్వాములు రైతు చిన్నరెడ్డెప్ప భూమిని కబ్జా చేశారనీ, వెంటనే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని న్యాయం చేయాలని నిరసన వ్యక్తం చేసారు. అనంతరం తహశీల్దార్ పార్వతికి వినతి పత్రమందించారు. జిల్లా నాయకులు యమలా చంద్ర, గుండా మనోహర్, శేఖర్, హరి, మండల నాయకులు కొత్తపల్లి మణి, కృపామణి, రెడ్డి, శ్రీరాములు, గుట్ట రెడ్డి, సురేష్, మనీ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచు గోపాల్‌రెడ్డి మృతి తీరని లోటు



చౌడేపల్లి, ఆగస్టు 4 ప్రభాతవార్త చింతమాకులపల్లి మాజీ సర్పంచు గోపాల్‌రెడ్డి పార్టీకే తీరని లోటని వైకాపా మండలాధ్యక్షుడు గౌడప్పగారి నాగభూషణరెడ్డి అన్నారు. అందరివాడుగా గుర్తింపు పొందిన గోపాల్‌రెడ్డి అజాత శత్రువుగా పేరుగడించారన్నారు. అలాంటి వ్యక్తి మరణం బాధాకరమని పలువురన్నారు. గోపాల్‌రెడ్డి మృతదేహానికి నివాళులర్పించారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసారు. మాజీ ఎంపిపి రుక్మిణమ్మ, మండల ఉపాధ్యక్షుడు నరసింహులుయాదవ్, వైకాపా మండల ఉపాధ్యక్షుడు జంగాలపల్లి రమణ, శంకరప్ప, కృష్ణమూర్తి తదితరులు సంతాపాన్ని తెలిపిన వారిలో ఉన్నారు.

## మహిళారైతు భూముల రికార్డులు తారుమారుచేస్తారా?

### -రెవిన్యూ అధికారిని సస్పెండ్ చేయాలంటూ మాలమహానాడు నేతల ధర్నా.



పెద్దపంజాణి ఆగస్టు 04 ప్రభాతవార్త: ఓ మహిళారైతుకు సంబంధించిన పొలంయొక్క రికార్డులను తారుమారుచేసిన రెవెన్యూ అధికారిపై చర్యలుతీసుకోవాలని డిమాండ్ చేస్తూ పెద్దపంజాణి తహశీల్దార్ కార్యలయం ఎదుట మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు యమలా సుదర్శన్, ఉపాధ్యక్షుడు గుండా మనోహర్,యమలా చంద్రయ్య తదితరులు దర్నా చేపట్టారు. వారు మాట్లాడుతూ..మండలంలోని రాజుపల్లి గ్రామానికి చెందిన ఎరుకుల కులానికి చెందిన మంగమ్మ అనే మహిళారైతు పొలానికి సంబంధించి రెవెన్యూ అధికారి రికార్డులు తారుమారు చేశారని బాధిత మహిళారైతుకు ఉన్నతాధికారులు న్యాయంచేయాలని డిమాండ్‌చేశారు. దర్నా సందర్భంగా పోలీసులు మండల తహశీల్దార్‌కార్యలయం వద్దకు చేరుకున్నారు.అంతకుముందు మాల మహానాడు నేతలు డా॥ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు.కార్యక్రమంలో రాష్ట్ర కర్యావర్గ సభ్యులు అశోక్,జిల్లా ప్రచార కార్యదర్శి తిప్పయ్య,మండల అధ్యక్షులు మంజునాథ్,మండల యువత అధ్యక్షులు వెంకటేష్, యువత ప్రధాన కార్యదర్శి గార్గేయ,చంద్రన్న,శివన్న,నాగరాజు,గంగులప్ప,రెడ్డెప్ప., కేశవ,గంగాదర,శివన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన పాలేటమ్మ జాతర

సోమల, ఆగస్టు 4, ప్రభాతవార్త



సోమల మండలం నెల్లిమంద పంచాయతీలో వెలసిన పాలేటి గంగమ్మ జాతర ఆది సోమవారాల్లో ఘనంగా నిర్వహించారు. ఆదివారం సాయంత్రం సిద్ధ పూజతో జాతర ప్రారంభమైంది. అనంతరం అమ్మవారికి పుట్టినిల్లుగా భావించే వంశస్థులు బోనాలు సమర్పించడంతో మిగిలిన గ్రామస్తులు తర్వాత రకరకాల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ బోనాల సమర్పించుకున్నారు. ఉదయం మూడు గంటల నుంచి ఎనిమిది గంటల వరకు వివిధ గ్రామాల నుంచి వచ్చిన ఎనిమిది చాందిని బండ్లును అమ్మవారి చుట్టూ తిప్పుతూ వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ బాణసంచా పేలుస్తూ సందడి సృష్టించడంతో జాతర తారాస్థాయికి చేరుకుంది. ఉదయం 7 గంటల నుంచి అమ్మవారిని దర్శించుకునేందుకు వీలుగా అమ్మవారిని ప్రత్యేక రథంపై ఆలయం ముందు ఉంచారు. రాత్రి దోపు తిరుణాల అనంతరం జాతర ముగిసినట్లు ఆలయ ధర్మకర్త సాకిబండ నరసింహులు తెలిపారు. ఎస్సై శివ శంకర్ జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతి భద్రతలు పర్యవేక్షించారు.

## జన నాయకుడు అర్జీలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

### - కడ పి.డి. వికాస్ మర్మత్



కుప్పం, ఆగస్టు 4 ప్రభాతవార్త జన నాయకుడు పోర్టల్‌కు ప్రజలనుంచి వచ్చే అర్జీలపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ ఆదేశించారు. సోమవారం స్థానిక మండల కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమాన్ని ఆయన చేపట్టారు. ఈసందర్భంగా ప్రజలు హౌసింగ్, పెన్షన్లు, రేషన్‌కార్డులు, రెవెన్యూ, వివిధ శాఖలకు సంబంధించి పలు అర్జీలను కడ పి.డి.కి అందజేశారు. అనంతరం ఆయన అధికారులనుద్దేశించి మాట్లాడారు. ప్రజలు ఇచ్చే సమస్యల పరిష్కారంకు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. రోజూ ఉదయం ప్రజలనుంచి వచ్చిన గ్రీవెన్స్‌లపై స్పందించి క్షేత్రస్థాయిలో వాటిని పరిశీలించి సమస్య ఏ స్థాయిలో ఉన్నదో తమ దృష్టికి తేవాలని ఆదేశించారు. ప్రతి బుధవారం వివిధ శాఖలకు సంబంధించి సమీక్ష నిర్వహిస్తానన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ చిట్టిబాబు, డిఇలు పురుషోత్తం, గురవారెడ్డి, ఎఫ్ఆర్వో జయశంకర్, రెస్కో ఎడిఇ హిమ్మత్ సాగర్, ఎఇ ఫయాజ్ బాషా, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పోటీ పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలి

చౌడేపల్లి, ఆగస్టు 4 ప్రభాతవార్త విద్యార్థులు పోటీ పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నాగరాజరెడ్డి అన్నారు. ట్రిపుల్ ఐటి, జెఇఇ వంటి పోటీ పరీక్షలకు సంబంధించిన నిఘంటువులను విద్యార్థులకందించారు. ప్రభుత్వ పాఠశాలలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. ఈక్రమంలోనే నిఘంటువులు, మూల్యాంకణాలు వంటివి అందిస్తోందన్నారు. విద్యార్థులు అందివచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఇష్టపడి చదివి రాణించాలన్నారు. వైస్ ప్రిన్సిపాల్ పరిమళ, అమర్‌నాథరెడ్డి, ఆనంద, అధ్యాపకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సిడిపిఎల్ 4 : నిఘంటువులందిస్తున్న ప్రిన్సిపాల్ అధ్యాపకులు

## వర్షాకాల సమస్యలపై దృష్టి సారించండి

చౌడేపల్లి, ఆగస్టు 4 ప్రభాతవార్త వర్షాకాలంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని తేదేపా మండలాధ్యక్షుడు గువ్వల రమేష్‌రెడ్డి(చిట్టి)అన్నారు. స్థానిక మండల పరిపాలనా భవనంలోని ఎంపిడిఓ, తహశీల్దార్, ఇజిఎస్ కార్యాలయాలను సందర్శించారు. ఆయా అధికారులతో సమస్యలపై సమీక్షించారు. సమస్యతో ప్రజలు వచ్చినప్పుడు వారికి సత్వరమే పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం పంచాయతీల వారీగా సమస్యలపై సమీక్షించారు. తహశీల్దార్ పార్వతమ్మ, ఎంపిడిఓ లీలామాధవి, శ్రీధర్‌రాజు(గిరి), పవన్‌కుమార్, అర్జున్‌రాయల్, కుమార్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సిడిపిఎల్ 5 : అధికారులతో సమీక్షిస్తున్న గువ్వల

## బెంగళూరు బ్యాడ్మింటన్లో రోటరీ ప్రతిభ



పుంగనూరు, ఆగస్టు 4, ప్రభాతవార్త బెంగళూరులో జరిగిన అంతర రాష్ట్రీయరోటరీ బ్యాట్మెంటన్ లీగ్‌లో పుంగనూరు రోటరీ క్లబ్ క్రీడాకారులు సత్తా చాటారు. శ్రీకాళహస్తి నుండి మైసూర్ వరకు వివిధ పట్టణాల నుండి వందకు పైగా పాల్గొన్న క్రీడాకారులతో పోటీలు ఘనంగా జరిగాయి. రోటరీ డిస్టిక్ గవర్నర్ శ్రీధర్ అధికారికంగా ప్రారంభించారు. రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఎలిజిబెత్ చరియాన్ విజేతలైన క్రీడాకారులకు ట్రోఫీలను అందించారు. ఈ లీగ్ మ్యాచ్లను నాలుగు జోన్లుగా విభజించి ఒక్కొక్క జోన్ నుండి 26 మంది బ్యాట్మెంటన్ ప్రాతినిధ్యం నిర్వహించారు. పుంగనూరు రోటరీ అధ్యక్షులు నానబాల గణేష్, సెక్రెటరీ సిఎస్ రాజారెడ్డి, రోటరీ సభ్యులు భాస్కర్ జెట్టి, అనిల్, ఆవుల హరిప్రసాద్, ముని రాజా, అర్షధాలి, సత్య చారి, పి. ఖలీల్ బాషలు పాల్గొన్నారు. ఈ లీగ్ జోన్లలో పుంగనూరు పట్టణానికి చెందిన అనిల్, ముని రాజా ఛాంపియన్ ట్రోఫీని అందుకున్నారు. నానబాల గణేష్, సిఎస్ రాజారెడ్డి, భాస్కర్ జెట్టి, ఆవుల హరిప్రసాద్, అర్షద్ షావలి, సత్యచారి, పి. ఖలీల్ బా షరన్నర్ అప్ ట్రోఫీ అందుకున్నారు. వీరిని పుంగనూరు రోటరీ సభ్యులు, పట్టణ క్రీడాకారులు, అభినందించారు.

## సిపిఐ మహాసభలను జయప్రదం చేయండి

పుంగనూరు, ఆగస్టు 4, ప్రభాతవార్త



ఆగస్టు 9, 10 తేదీలలో నగిరి లో జరిగే సిపిఐ 24 మహాసభలను జయప్రదం చేయాల్సిందిగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ నాగరాజు, సహాయ కార్యదర్శి డాక్టర్ టి.జనార్దన్ లు పిలుపిచ్చారు. సోమవారం పుంగనూరు భగత్ సింగ్ కాలనీలో జరిగింది. కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు ఎన్నికల హామీలు విస్మరిస్తూ ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్నారని, మోడీ ప్రభుత్వం సంవత్సరానికి కోటి ఉద్యోగాలు, ప్రతి వ్యక్తి అకౌంట్లో 15 లక్షల వేయడం, రైతు ఆధాయం రెట్టింపు చేయడం వంటి బూటకపు విధానాలతో నేడు ప్రజా వ్యతిరేకత పెరుగుతోందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సైతం సూపర్ సిక్స్ పథకాలను, విస్మరిస్తోందని, విద్యుత్ ఛార్జీలు పెంచడం, అవినీతి కార్యక్రమాలను ప్రోత్సహిస్తుందని పేర్కొన్నారు.

## మూడు పంచాయతీల్లో బాబు షూరిటీ - మోసం గ్యారంటీ కార్యక్రమం

సదుం, ఆగస్టు 4, ప్రభాతవార్త వైయస్సార్సీపి మండల పార్టీ ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ పేరుతో సదుం మండలం తిమ్మా నాయునిపల్లి, రెడ్డివారిపల్లి, చింతపర్తి వారిపల్లి పంచాయతీలలో సోమవారం నిర్వహించారు.ఎన్నికలలో సమయంలో కూటమి నాయకులు ఇంటి ఇంటికి ఇచ్చిన బాండ్లను వివరించారు.మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డి ప్రసంగాన్ని వినిపించారు. వై ఎస్సార్సీపి రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి, సదుం జడ్పీటీసీ సోమశేఖర రెడ్డి , పార్టీ అధ్యక్షులు రెడ్డెప్ప రెడ్డి, ఉమ్మడి చిత్తూరు జిల్లా ఐటీ విభాగం అధ్యక్షులు ప్రకాష్ రెడ్డి, వైస్ ఎంపిపి ధనుంజయ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు ఇమ్రాన్, స్థానిక సర్పంచ్ లు మురళీ రెడ్డి, హనుమంత రెడ్డి, రేణుక రామచంద్రయ్య, ఎంపిటిసిలు మంగమ్మ వాసు, ప్రచార విభాగం రాష్ట్ర కార్యదర్శి నారాయణ రెడ్డి, పుంగనూరు నియోజకవర్గం ప్రచార విభాగం అధ్యక్షులు శ్రీనివాసులు, సీనియర్ నాయకులు కృష్ణా రెడ్డి, మండల పరిధిలలోని సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## పోలీసు గ్రీవెన్స్‌కు 55 సమస్యలు



చిత్తూరు, ఆగస్టు 4 ప్రభాతవార్త: ప్రజా సమస్యలను పరిష్కరించడానికి చిత్తూరు జిల్లా పాత పోలీసు కార్యాలయంలో సోమవారం ఎస్పీ మణికంఠ చందోలు నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి జిల్లా నలుమూలల వున్న ప్రజల నుండి 55 సమస్యలు అందాయి. ఈ సమస్యలను పరిశీలించిన ఎస్పీ మణికంఠ చందోలు క్షేత్ర స్థాయిలో సత్వరం సమస్యలను పరిశీలించి పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆపరేషన్స్ ఎఎస్పీ, ఇన్‌ఛార్జ్ అడ్మిన్ ఎఎస్పీ రాజశేఖర్‌రాజు, డిటిసి డిఎస్పీ రాంబాబులు పాల్గొని ప్రజల నుండి సమస్యలపై అర్జీలు స్వీకరించారు.

## మహిళల రక్షణ కోసమే శక్తియాప్ సేవలు

### - మహిళా ఇన్స్‌పెక్టర్ శ్రీనివాసరావు

చిత్తూరు, ఆగస్టు 4 ప్రభాతవార్త: మహిళలకు రక్షణ కల్పించడం కోసమే పోలీసు శాఖ శక్తి యాప్, మహిళల అత్యవసన ఫోన్ నెంబర్లు కేటాయించడం జరిగిందని వీటిపై మహిళలు, విద్యార్థినిలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని మహిళా పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ బి.శ్రీనివాసరావు అన్నారు. చిత్తూరు విజయం డిగ్రీ కళాశాలలో సోమవారం మహిళా స్టేషన్ ఇన్స్‌పెక్టర్ బి.శ్రీనివాసరావు విద్యార్థినిలకు శక్తియాప్, మహిళల అత్యవసర ఫోన్ నెంబర్లపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## అపోలో విద్యార్థుల మానవతా హస్తం

చిత్తూరు, ఆగస్టు 4 ప్రభాతవార్త:



అపోలో యూనివర్సిటీ విద్యార్థులు సోషియల్ రిస్పాన్సిబిలిటీ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం చిత్తూరులోని తపోవనం వృద్ధాశ్రమంను సందర్శించారు. ఈ సందర్భంగా అపోలో యూనివర్సిటీ విద్యార్థుల తపోవనంలో వున్న వృద్ధులపై ప్రేమ, మమకారం, సేవ చాటుకున్నారు. అపోలో విద్యార్థులు తపోవనంలో ఆశ్రమం పొందుతున్న వృద్ధులను స్నేహితుల్లా పలకరించి వారి జీవితానుభవాలను ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు. అయిన వారి కోసం మౌనంగా ఎదురుచూస్తున్న అవ్వాతాతలను తమ మాటలతో పలకరించి నవ్వులతో ఊరట కల్పించారు. ఈ సందర్భంగా అపోలో విద్యార్థులు వృద్ధాశ్రమంకు అవసరమైన కూరగాయాలు, పప్పులు, రాగులు, మిరపకాయలు తదితర నిత్యవసర వస్తువులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫ్యాకల్టీ కో-ఆర్డినేటర్ డాక్టర్.ఎ.దివ్య, విద్యార్థి కో-ఆర్డినేటర్లు కె.మేఘన, పి.జస్వతి, తపోవనం మేనేజర్ ముత్యాలశెట్టి, విద్యార్థులు పాల్గొన్నారు.

## అపోలోలో కొత్తగా మరో 3 క్లబ్‌లు



చిత్తూరు, ఆగస్టు 4 ప్రభాతవార్త: చిత్తూరు అపోలో యూనివర్సిటీలో నూతనంగా మరో మూడు క్లబ్‌లు సోమవారం ఆవిష్కృతమైయ్యాయి. అపోలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ వినోద్‌బాట్ కొత్త క్లబ్‌ల లోగోలను ఆవిష్కరించి మాట్లాడుతూ యూనివర్సిటీలో కొత్తగా కోడింగ్ క్లబ్, కెరీర్ కాటలిస్ట్ క్లబ్, పబ్లిక్ స్పీకింగ్ క్లబ్‌లను అధికారికంగా ప్రారంభిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ డాక్టర్ వినోద్‌భట్ మాట్లాడుతూ విద్యార్థులు పాఠ్యపుస్తకాల పరిమితిని దాటి ప్రాక్టికల్ నైపుణ్యాలను సైతం సాధించాలని, క్లబ్‌లు యువతలో సృజనాత్మకతను పెంపొందించి నాయకత్వ లక్షణాలను అభివృద్ధి చేసే వేదికలు కావాలని పేర్కొన్నారు.కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.పోతరాజు, స్టూడెంట్స్ ఎఫైర్స్ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎస్ఎస్ షాని, నూతన క్లబ్‌ల ఫ్యాకల్టీ కో-ఆర్డినేటర్లు డాక్టర్ ఎబి ముంజు, డాక్టర్ సి.ఫక్కిరయ్య, మహ్మద్ ఇమ్రాన్, డీన్‌లు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు నూతన క్లబ్‌ల లక్ష్యాలు,కార్యాచరణల గురించి ప్రదర్శనలు నిర్వహించారు.

## ద్రవిడ వర్సిటీలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ



కుప్పం, ఆగస్టు 4 ప్రభాతవార్త ద్రవిడ వర్సిటీ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన డా॥ నందమూరి తారకరామారావు క్లాస్‌రూమ్ కాంప్లెక్స్‌లో ద్రవిడ వర్సిటీ వ్యవస్థాపకులు దివంగత ఎన్టీఆర్ విగ్రహాన్ని వర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య ఎం.దొరస్వామి ఆవిష్కరించారు. ఈ విగ్రహం రాజమహేంద్రవరంలో ప్రత్యేకంగా తయారు చేయించారు. ఆయన మాట్లాడుతూ ద్రవిడ భాషా సంస్కృతుల పట్ల దివంగత ఎన్టీఆర్‌కు ఉన్న విశేషఅనురాగంతోనే ద్రవిడ వర్సిటీ స్థాపనకు ఆయన శ్రీకారం చుట్టారన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య కిరణ్‌కుమార్, అకడమిక్ డీన్ ఆచార్య శ్యామల, డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ ఆచార్య విజయవర్ధిని, వైస్ ప్రిన్సిపాల్ డా॥ హరికృష్ణ, ఇంజనీర్ రఘుపతి, ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ డ్రైవర్ మృతి.. అంత్యక్రియలకు ఆర్థికసాయం

కుప్పం, ఆగస్టు 4 ప్రభాతవార్త



మున్సిపల్ పరిధి తంబిగానిపల్లికి చెందిన ఆర్టీసీ డ్రైవర్ బాలరాముడు మృతి చెందారు. ఈయన అనారోగ్యంతో బాధపడేవారు. విషయం తెలుసుకున్న ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం తంబిగానిపల్లికి చేరుకుని బాలరాముడు మృతదేహానికి నివాళులు అర్పించి కుటుంబీకులకు ధైర్యం చెప్పారు. అనంతరం ఆర్టీసీ సంస్థ తరపున అంత్యక్రియల నిమిత్తం పాతికవేల రూపాయలు అందించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ సెల్వరాజ్, నేతలు డా॥ వెంకటేష్, సత్యేంద్రశేఖర్, ఆర్ముగం, సురేష్‌కుమార్, నాగేంద్ర, ఆర్టీసీ నేతలు, ఉద్యోగులు పలువురు పాల్గొన్నారు.

## బాలసుబ్రమణ్యస్వామి ఆలయంకు 3.12లక్షల ఆదాయం

కుప్పంరూరల్, ఆగస్టు 4 ప్రభాతవార్త మండలంలోని చెక్కునత్తం పంచాయతీ పెరిపల్లం శ్రీ బాలసుబ్రమణ్యస్వామి ఆలయానికి 3,12088రూ.ల ఆదాయం లభించింది. సోమవారం ఆలయం వద్ద హుండీ లెక్కింపు నిర్వహించారు. హుండీ ద్వారా రూ 1,96520లు, పెళ్లిళ్లద్వారా రూ 40030, తులాభారంతో రూ 13435లు, ఆడికృత్తిక చందాల ద్వారా రూ 5563, ఆవుదూడ విక్రయం ద్వారా రూ 6500ల ఆదాయం వచ్చినట్లు గ్రామస్తులు తెలిపారు.

## శాంతిపురం సింగిల్‌విండోను ఆదర్శం చేయాలి

### - ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్

శాంతిపురం, ఆగస్టు 4 ప్రభాతవార్త



శాంతిపురం సింగిల్‌విండోను రాష్ట్రం లోనే ఆదర్శవంతంగా చేయాలని ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. సోమవారం పిఎసిఎస్ నూతన పాలకవర్గం బాధ్యతలు చేపట్టింది. ఆయన మాట్లాడుతూ రైతులకు అన్ని విధాలా సింగిల్ విండో ఉపయోగపడాలని సూచించారు. ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం మాట్లాడుతూ గాడి తప్పిన శాంతిపురం సింగిల్‌విండోను ఆదర్శం చేసేందుకు ఛైర్మన్ గోపాల్, సభ్యులు దాము, హరి కృషి చేయాలన్నారు. ఇది వీరికి పరీక్షా సమయం అన్నారు. పిఎసిఎస్ అధ్యక్షుడు గోపాల్ మాట్లాడుతూ తమపై ఉంచిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించి రైతులకు అందుబాటులో ఉంటామన్నారు. అంతకుముందు స్థానిక ఎన్టీఆర్ విగ్రహం నుంచి పిఎసిఎస్ కార్యాలయం దాకా దేశం నేతలు ర్యాలీ నిర్వహించి బాణసంచా కాల్చారు. కార్యక్రమంలో కడ సభ్యులు డా॥ బిఆర్ సురేష్‌బాబు, టిడిపి మండల అధ్యక్షుడు విశ్వనాథనాయుడు, నేతలు ఉదయ్‌కుమార్, రాజు, రమేష్, బాలు, చిట్టి, సుగుణమ్మ, వేదశ్రీ, ఉమాపతి, కేశవులు, శ్యామలమ్మ, హేమ, సరిత, పొలారాణి, సిఇఒ శివారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

ఫోటో రైటప్ :

# అధికారులపై మండిపడ్డ ఎమ్మెల్యే

వెంకటగిరి, ఆగస్టు4 ప్రభాతవార్త : మండల పరిషత్ కార్యాలయంలో జరిగే ప్రజా విజ్ఞప్తుల జనానికి అధికారులు ఎవరూ హాజరు కాకపోవడంతో ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ మండిపడ్డారు. వెంకటగిరి ఎంపీడీవో ఆఫీస్‌లో జరిగే ప్రజా విజ్ఞప్తుల దినానికి ఎమ్మెల్యే కురుగొండ్ల ఆకస్మికంగా వచ్చారు. ప్రతి సోమవారం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజా విజ్ఞప్తుల దినాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అయితే ప్రజా విజ్ఞప్తుల దినానికి అధికారులు హాజరు కాకపోవడంతో ప్రజల్లో కూడా సమస్యలు పరిష్కారం కావడం లేదని నమ్మకం పోయినట్లు తెలిపారు. ప్రతి సోమవారం ప్రజా విజ్ఞప్తుల దినం జరుగుతుందని అధికారులకు తెలిసి కూడా ఎందుకు హాజరు కాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా విద్యార్థుల దినానికి హాజరుకాని అధికారులపై జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేస్తారని తెలిపారు. ఎంపీపీ తనూజరెడ్డి కూడా ప్రజా విజ్ఞతుల దినానికి హాజరు కాకపోవడంపై ఆశ్చర్య వ్యక్తం చేశారు. ఎంపీడీవో ఆఫీస్ ఏఓ నరసింహులు, వెలుగు ఏపీఎం మాత్రమే ప్రజా విజ్ఞప్తుల దినం కార్యక్రమంకు హాజరయ్యారు.



ఆస్పత్రి డాక్టర్లు బాగా చూస్తున్నారా లేదా అని రోగులను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెంట ఎంఈఓ బాబయ్య, నీటిపారుదల శాఖ ఏఈ బాబురావు తదితరులు ఉన్నారు.

## వెంటనే సమస్యలు పరిష్కరించాలి



వెంకటగిరి, ఆగస్టు 4 ప్రభాతవార్త: 14వ వార్డులో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కౌన్సిలర్, నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఆర్టిఐ విభాగం అధ్యక్షులు ఆరి శంకరయ్య అధికారులను కోరారు. మూడు సంవత్సరాల క్రితం 14వ వార్డులో విద్యుత్ స్తంభాలు ఏర్పాటుకు కౌన్సిల్ తీర్మానంలో కూడా ఆమోదించారని తెలిపారు. విద్యుత్ స్తంభాల ఏర్పాటుకు విద్యుత్ శాఖ వారికి నాలుగు లక్షల డెబ్బై ఐదు వేల రూపాయలు చెల్లించాలని ఆ శాఖ వారు తెలిపారు. అలాగే సైడ్ డ్రైన్లు, సిమెంట్ రోడ్లు వేయించేందుకు మున్సిపాలిటీ కౌన్సిల్ తీర్మానం కూడా జరిగిందని తెలిపారు. మూడు సంవత్సరాలు కావస్తున్న నేటికీ పనులు చేపట్టలేదని శంకరయ్య అన్నారు.

## గ్రీవెన్స్‌లో అర్జీలు స్వీకారణ

వాకాడు, ఆగస్టు 4 ప్రభాతవార్త : మండల తహశీల్దార్ కార్యాలయంలోని సోమవారం డిప్యూటీ తహశీల్దార్ ఎస్ కే రఫీ ఆధ్వర్యంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం జరిగింది. డీటీ మాట్లాడుతూ మండలంలోని పలు పంచాయతీలు గ్రామాల నుండి వేరువేరుగా అర్జీలు వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులు, ఎంఈఓ నసీం అలీ, ఆర్డబ్ల్యుస్ ఏఈ సుమాంజలి, అగ్రికల్చర్ అధికారి దీప, వివిధ శాఖ అధికారులు, వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



## నడపలేక మూతపడి...శిథిలావస్థలో పరిశ్రమలు



గూడూరు, ఆగస్టు 4 ప్రభాతవార్త : నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ఏర్పాటు చేసిన పరిశ్రమలు యజమానులు వేల ఎకరాలు భూములు ప్రభుత్వ నుండి భూములు తీసుకుని ప్రస్తుతం మూతపడి శిథిలావస్థలో ఉన్నాయని, కేవలం 5 సంవత్సరాల కూడా పరిశ్రమలు నడపలేదని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పంటా శ్రీనివాసులురెడ్డి అన్నారు. తిరుపతి జిల్లా గూడూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనాను కలిసి వినతి పత్రం సమర్పించారు. చిల్లకూరు మండలంలో వేల ఎకరాల్లో ఏర్పాటు చేసిన ఎస్‌బిక్యూ స్టీల్ పరిశ్రమ, చింతవరంలో ఏర్పాటు చేసిన మాస్ అపెరల్ ఫ్యాబ్రిక్ పరిశ్రమలు కోట్ల రూపాయలు బ్యాంకుల వద్ద రుణాలు పొంది నేడు శిథిలావస్థకు చేరుకున్నాయని అన్నారు. పేదలకు పంచాల్సిన ప్రభుత్వ భూములు బడా బాబులకు అప్పగించి కోట్ల రూపాయల ప్రజా ధనాన్ని దోచుకుంటున్నారని అన్నారు. అదే విధంగా పరిశ్రమలు కోసం తీసుకున్న భూములలో సిలికా వ్యాపారం చేయాలని ప్రభుత్వఅనుమతులకోసం ప్రయత్నం చేస్తున్నారని తెలిసింది. కార్యక్రమంలో రావూరి బ్రహ్మయ్య, గుంటమడుగు సుబ్బారామరాజు, చిలుకూరి వేమయ్య, బూచిశీహరి, మూర్తిలు పాల్గొన్నారు.

## మహిళల భద్రతా కొరకే శక్తి యాప్



గూడూరు, ఆగస్టు 4 ప్రభాతవార్త: స్థానిక ఎస్.కే.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు సైబర్ క్రైమ్, ట్రాఫిక్ నిబంధనలు, మరియు శక్తి యాప్ ఉపయోగము మొదలైన అంశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గూడూరు పట్టణ ఏఎస్ఐలు ఎస్. ఝాన్సీ, వి.విజయశ్రీలు విద్యార్థులను ఉద్దేశించి సైబర్ క్రైమ్‌కు గురికాకుండా జాగ్రత్తగా ఉండాలని అదేవిధంగా ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన పెంచుకోవాలని, మహిళా భద్రతను మరింత మెరుగుపరిచే లక్ష్యంతో శక్తి అనే ప్రత్యేక యాప్‌ను మన ప్రభుత్వం రూపొందించిందని మహిళలందరూ వారి రక్షణకై బాధ్యతగా ఉపయోగించాలని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. శివప్రసాద్ మాట్లాడుతూ మహిళలు, చిన్నారుల భద్రత, రక్షణ కోసం పోలీసుశాఖ కొత్తగా శక్తి యాప్‌ను అందుబాటులోకి తెచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ ఝాన్సీ వాణి, ఎన్‌సిసి కోఆర్డినేటర్ మైమూన్, రెడ్ రిబ్బన్ క్లబ్ కోఆర్డినేటర్ డాక్టర్ బి. పీర్ కుమార్, అధ్యాపకులు డాక్టర్ కోటేశ్వరరావు, డాక్టర్ సురేంద్ర, డాక్టర్ విజయ మహేష్, కిరణ్మయి, భీమవరపు లక్ష్మి, శ్రీధర్ శర్మ, కృపా కరుణ వాణి, డాక్టర్ శైలజ, రవిరాజు, హిమ బిందు, రమేష్, గోపాల్, శ్రీలత, శైలజ, సుందరమ్మ, పద్మమ్మ, తదితర అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## గిరిజనులకు ప్రభుత్వ పథకాలను అందించడమే లక్ష్యం



గూడూరు, ఆగస్టు 4 ప్రభాతవార్త: గిరిజనులకు పూర్తి స్థాయిలో ప్రభుత్వ పథకాలు అందించడమే లక్ష్యమని మట్టం శ్రావణిరెడ్డి పేర్కొన్నారు. సోమవారం గూడూరు పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ వెంకట ప్రసాద్ గిరిజనులకు ఆధార్ కార్డు నమోదు కొరకు 48 స్థానిక ఆధారిత సర్టిఫికెట్లను మంజూరు చేశారు. అనంతరం ఆధార్ సెంటర్‌లో చెన్నూరు గ్రామానికి చెందిన 48 మంది గిరిజనులకు ఆధార్ గుర్తింపు కార్డులను తీయించారు. ఈ సందర్భంగా మట్టం శ్రావణిరెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే సునీల్ కుమార్ సూచనల మేరకు గిరిజనుల కోసం ప్రభుత్వం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిందన్నారు.

## తల్లిపాల వారోత్సవాలు

గూడూరు, ఆగస్టు 4 ప్రభాతవార్త: చెన్నూరు సెక్టార్‌లోని చెన్నూరు గిరిజన కాలనీలో తల్లిపాల వారోత్సవాలు సిడిపిఓ ఆదేశాల మేరకు సూపర్‌వైజర్ శివజ్యోతి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ప్రసవించిన గంట లోపు ఇచ్చే పాలు బిడ్డకు మొదటి టీకా, వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు ఎ. కల్యాణి, జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా చైతన్యంలో కీలక భూమిక కమ్యూనిస్టులదే

సూళ్లూరుపేట, ఆగస్టు 4 ప్రభాతవార్త: భారత కమ్యూనిస్టు పార్టీ వర్గ పోరాటాల ఘనమైన చరిత్ర కలిగిన పార్టీ అని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ ఎంఎల్‌సి జల్లి విల్సన్ అన్నారు. సోమవారం స్థానిక సత్యసాయి కల్యాణ మండపంలో తిరుపతి జిల్లా సిపిఐ ప్రతినిధుల మహాసభలో ఆయన పాల్గొన్నారు. చిన్నం పెంచలయ్య, రాధాకృష్ణ, బండి చలపతి, నదియా అధ్యక్షతన జరిగిన ఈ సభల్లో జల్లి విల్సన్ మాట్లాడుతూ ప్రజాచైతన్యంలో భారతదేశ చరిత్రలో కీలక భూమిక పోషించింది కమ్యూనిస్టులే అన్నారు. బ్రిటీష్ పాలకులకు వ్యతిరేకంగా పోరాడి స్వాతంత్ర్యం అనంతరం కార్మిక, కర్షకుల సమస్యల పరిష్కారం కోసం ఇప్పటికీ అలుపెరగని పోరాటం చేస్తుందన్నారు. మోడీ అధికారంలోకి వచ్చాక దేశంలో ప్రజాస్వామ్యం అపహాస్యమవు తోందన్నారు. ఆర్ఎస్ఎస్ ఆదేశాలతో దేశాన్ని మోడీ పాలిస్తున్నాడని, ఒకే దేశం, ఒకే భాష, ఒకే మతం అనే నినాదంతో దేశంలో మత కల్లోలాలు సృష్టించి రాజకీయ లబ్ధి పొందుతున్నారని విమర్శించారు. హిందువులకు అనుకూలంగా పనిచేస్తున్న ఆర్ఎస్ఎస్ లాంటి సంస్థలకు అనుకూలంగా పనిచేస్తున్నారని తెలిపారు. ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ సనాతన ధర్మాన్ని భుజానికెత్తు కోవడం శోచనీయమని తెలిపారు. స్మార్ట్ మీటర్ల పేరుతో రాష్ట్రప్రభుత్వం సామాన్య, మధ్యతరగతి ప్రజల కడుపుకొడుతుందని విల్సన్ చెప్పారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకు వామపక్ష లౌకిక పార్టీలను కలుపుకుని ప్రజాపోరాటాలు చేస్తామని విల్సన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు హరినాథరెడ్డి, ఎ.రామానాయుడు, శివారెడ్డి, జయలక్ష్మి, మాజీ ఎంఎల్‌సి సత్తి నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఎంటెక్‌కు విద్యార్థులను దూరం చేసిన లోకేష్

**మాజీ మంత్రి ఆర్.కె.రోజా**



పుత్తూరు, ఆగస్టు 4 ప్రభాతవార్త : ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ నిర్వాకం విద్యార్థుల పాలిట శాపంగా మారిందని వైసిపికి చెందిన పర్యాటక శాఖ మాజీ మహిళామంత్రి ఆర్.కె.రోజా సోమవారం ఒక ప్రకటనలో విమర్శించారు. ఇంజనీరింగ్ కాలేజీలకు ఫీజు రీఎంబర్స్‌మెంట్ చేయకపోవడం వల్ల పలు కాలేజీలు విద్యార్థులకు బిటెక్ సర్టిఫికెట్లు ఇవ్వలేదని, దీని వల్ల వారు ఎంటెక్ కోర్సుల్లో చేరలేకపోయారని తెలిపారు. కాలేజీ యాజమాన్యాలు ఫీజులు చెల్లించిన విద్యార్థులకు మాత్రమే సర్టిఫికెట్లు అందించాయని తెలిపారు. నేరుగా కాలేజీలకే ఫీజు రీఎంబర్స్‌మెంట్ చేస్తామని నమ్మబలికిన ముఖ్యమంత్రి, విద్యా శాఖ మంత్రి విద్యార్థులకు సంబంధించిన ఫీజుల సొమ్మును కాలేజీలకు చెల్లించకపోవడం వల్ల సుమారు 600 మంది విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. జగనన్న పాలనలో ఒక్క విద్యార్థి కూడా ఈ విధంగా ఇబ్బంది పడలేదని గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో లక్షల మంది విద్యార్థుల ఫీజు రీఎంబర్స్‌మెంట్ బకాయిలు పెడుతూ ఆ పథకాన్ని నీరుగార్చడమే కాకుండా విద్యార్థుల భవిష్యత్‌ను నాశనం చేస్తున్నారని ఆందోళన చెందారు. మూలనున్న ముసలమ్మ కూడా బటన్ నొక్కుతుందని జగనన్నను కామెంట్ చేసిన వీరు ఫీజు రీఎంబర్స్‌మెంట్ బటన్ ఎందుకు నొక్కలేకపోతున్నారో అర్థం కావడం లేదన్నారు. విద్యా శాఖలో మార్పులు కేవలం ప్రకటనలకే పరిమితం అవుతున్నాయని, నారా లోకేష్ నేతృత్వంలో విద్యా శాఖలో ఏం జరుగుతోందో తెలియక అధికార యంత్రాంగం, విద్యార్థులు అయోమయానికి గురవుతున్నారని తెలిపారు.

## శేష వాహనంపై శ్రీ ద్రౌపదీదేవి ఊరేగింపు



పుత్తూరు రూరల్, ఆగస్టు 4 ప్రభాతవార్త: పుత్తూరు పట్టణంలోని శ్రీ ద్రౌపదీదేవి సమేత శ్రీ ధర్మరాజుల స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామి, అమ్మవారు శేష వాహనంపై ఊరేగుతూ భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. ఉదయం ఉత్సవం కార్యక్రమాన్నినిర్వహించారు. సాయంత్రం బకాసుర వధ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం, సాయంత్రం గెరిగె ఉత్సవాన్ని పురవీధుల్లో ఊరేగించారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలంకరణ, వేపాకు తోరణాలతో సుందరంగా అలంకరించారు. ఆలయ ఆవరణలో మహాభారత హరికథ గానం కార్యక్రమం చేపట్టారు. రాత్రి విద్యుత్ దీపాలంకరణ ప్రత్యేక పుష్పాలతో అలంకరించి స్వామి, అమ్మవార్లను శేష వాహనంపై ఊరేగించారు. భక్తులు స్వామివారికి, అమ్మవారికి కర్పూర హారతులు ఇచ్చి పూజలు చేశారు.

**నేడు ఆలయంలో...**

శ్రీ ద్రౌపదీదేవి సమేత శ్రీ ధర్మరాజు స్వామి బ్రహ్మోత్సవ సందర్భంగా మంగళవారం ఉదయం 9 గంటలకు పల్లకిసేవ, మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం, రాత్రి కల్యాణోత్సవం, అలాగే స్వామి, అమ్మవార్లు అశ్వ వాహనంపై ఊరేగింపు కార్యక్రమాలు, రాత్రి 9 గంటలకు పైబడి ఏకాంతసేవ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆలయకోవిల్ కార్ సాల్వాకం కిష్టప్ప మొదలి తెలిపారు.

## గణనాధుని సన్నిధిలో కర్నాటక రాష్ట్రప గవర్నర్



కాణిపాకం, ఆగస్టు 4 ప్రభాతవార్త: కర్నాటక రాష్ట్ర గవర్నర్ థావర్ చంద్ గెహ్లాట్ సోమవారం కుటుంబసమేతంగా కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన వారికి ఆలయ రాజగోపుం వద్ద ఈఓ పెంచల కిషోర్,అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వారు స్వామివారి సేవలో పాల్గొన్నారు. వారికి వేదమండపంలో వేదపండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి శేషవస్త్రాలను, ప్రసాదాలను అందజేశారు. అనంతరం శ్రీవీరాంజనేయస్వామి ఆలయం, నవగ్రహ ఆలయంలలో కూడా పూజలు నిర్వహించారు.వారి వెంట ఆలయ ఏఈఓ రవీంద్రబాబు,ఏఆర్ అడిషనల్ ఎస్పీ నందకిషోర్, డీఎస్పీ సాయినాథ్, చిత్తూరు రూరల్ వెస్ట్ సీఐ శ్రీధర్‌నాయుడు, ఆలయ సూపరెండెంట్‌లు కోదండపాణి, వాసు, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ బాలాజీనాయుడు, చిట్టిబాబు పాల్గొన్నారు.

## సామాన్య భక్తుల్లా ...అన్నప్రసాదాల స్వీకరణ

**-నాణ్యత రుచిపై భక్తుల నుండి అనూహ్యస్పందన**



తిరుమల,ఆగస్టు 4ప్రభాతవార్తప్రతినిధి: అవును ఆ ఇద్దరు అధికారులు టిటిడి ఈఓ జె.శ్యామలరావు, అదనపు ఈఓ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి సామాన్య భక్తుల్లా అన్నప్రసాదం భవనంలో అన్నప్రసాదాలు స్వీకరించారు. సామాన్య భక్తులతో కలసి వారిద్దరూ అన్నప్రసాదాలు రుచి,నాణ్యతపై మాటామంతీ కలిపి సమాచారం రాబట్టారు. భక్తులు దేవుని ప్రసాదంగా ఆనందపరవశులయ్యారు. అన్నప్రసాదం డిప్యూటీ ఈఓ రాజేంద్రతో కలసి పరిశుభ్రత, ముడిసరుకుల నిల్వ గది తదితర ప్రాంతాలను పరిశీలించారు.

## యోగపోటీల్లో రెండు బంగారు పతకాలు



శ్రీకాళహస్తి ఆగస్టు 4 ప్రభాతవార్త: శ్రీకాళహస్తికి చెందిన యోగా విద్యార్థికి బంగారు పతకం సాధించారు. ఆమెను శ్రీకాళహస్తిలో సత్కరించారు. క్రీడాకారులు కళాకారులకు నిలయంగా ఉన్న శ్రీకాళహస్తిలో యోగా విద్యార్థులకు పలు చోట్ల శిక్షన ఇస్తున్నారు. జిల్లా,రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటూ పతకాలు సాధిస్తున్నారు. తిరుపతిలో యోగసనాలో స్పోర్ట్స్ అసోషియన్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి ఛాంపియన్‌షిప్ యోగాపోటీలో చిత్తూరు, తిరుపతి జిల్లా విద్యార్థులు పాల్గొన్నారు.అందులో భాగంగా శ్రీకాళహస్తిలోని శ్రీ శివసాయియోగసెంటర్ మాస్టర్ అయిలం సుజాతకు రెండు బంగారు పథకాలు అదే విధంగా వీరి విద్యార్థి అయిన యక్షిమైత్రికి బ్యాక్ బైడింగ్‌లో మొదటి స్థానం, ఫార్వర్డ్‌బైడింగ్‌లో మూడవస్థానం కైవసం చేసుకున్నట్లు యోగనిర్వహకులు తెలిపారు. అయిలం సుజాత మాట్లాడుతూ యోగ వల్ల మానసిక ఉల్లాసం,ఆరోగ్యం మెరుగవు తాయన్నారు.

## శ్రీకాళహస్తిలో వర్షం... ప్రజలు హర్షం



శ్రీకాళహస్తి,ఆగస్టు 4 ప్రభాతవార్త : నెల రోజులుగా ఎండా కాలాన్ని మరిపించే విధంగా సెగలతో తల్లడిల్లిన జనానికి సోమవారం సాయంత్రం వరుణ దేవుడు ఉపశమనం కల్గించాడు.ఉదయం నుంచి సెగలతో అల్లాడిపోయిన జనానికి వర్షం కాస్త ఊరట కల్గించింది.సోమవారం సాయంత్రం 5గంటల నుంచి ఉరుములు మెరుపులతో కూడిన వర్షం సుమారు ఒగంట పాటు కురిసి చల్లదనాన్ని అందించింది. ఒక్కసారిగా ధమ ధమా అంటూ ఉరుములతో జనం భయభ్రాంతులయ్యారు.శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చిన జనం ఎండలతో తేరువీదిలో కాళ్ళు కాలుతూ బొబ్బలెక్కుతూ పరుగులు తీసారు. ఒక్కసారిగా ఉరుములతో కూడిన వాన కురవటంతో తేరువీధి, ముత్యాలమ్మగుడివీధి, నగరి వీధి, సినిమావీధిలు జలమయమయ్యాయి. వడగళ్ళ వానా అన్నట్లు కురిసింది. వర్షంలో ఉరుములు మెరవటంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం కల్గింది.సుమారు ఓ గంట పాటు జనజీవనపం స్థంభించింది.వ్యాపారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.వర్షం పుణ్యామా అని మున్సిపల్ కాలువల్లోని మురుగు కొట్టుకుపోయింది. దుర్గంధం తొలగింది. అయితే వర్షంతో ఓటేరు కాల్వలోని చిన్న మసీదు ప్రాంతంలో నీరు మోకాలు లోతు రావటంతో వాహనదారులు, ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

# గూడూరు డివిజన్

## సిద్ధవరంలో సుపరిపాలనలో తొలి అడుగు



కోట, ఆగస్టు 4 ప్రభాతవార్త: మండలం సిద్ధవరం, పుచ్చలపల్లి పంచాయతీల్లో సోమవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగింది. ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యేకి టీడీపీ నాయకులు, కార్యకర్తలు బ్రహ్మరథం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను సీఎం కూటమి సర్కార్ ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి అధ్యక్షులు పలగాటి భాస్కర్‌రెడ్డి, చిల్లకూరు దశరధరామిరెడ్డి, నల్లపరెడ్డి వినోద్‌రెడ్డి, దువ్వూరు రామలింగారెడ్డి, జలీల్ అహ్మద్, నెల్లూరు మోహన్‌రెడ్డి, వెంకన్నపాలెం సర్పంచ్ మధుయాదవ్, ఎంపిటిసిలు దారా సురేష్, షంషుద్దీన్, చెంగ్రావు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపిలో చేరిన వైసీపీ సర్పంచ్ దంపతులు



కోట, ఆగస్టు 4 ప్రభాతవార్త: సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా సోమవారం కోట మండలం సిద్ధవరం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్ పాల్గొన్నారు. వైసీపీకి చెందిన సర్పంచ్ ఇంగిలాల సుజాత, ఆమె భర్త రామయ్య, వారి అనుచరులు తెలుగుదేశం పార్టీలో చేరారు. తెలుగుదేశం కండువాలు కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు పలగాటి భాస్కర్‌రెడ్డి, దువ్వూరు రామలింగారెడ్డి, నల్లపరెడ్డి వినోద్‌కుమార్‌రెడ్డి, చిల్లకూరు దశరధరామిరెడ్డి, పాపారెడ్డి పురుషోత్తమరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి తిరుమలశెట్టి కోటేశ్వరరావు, మారంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, చెంగ్రావు, దారా సురేష్, షంషుద్దీన్‌లు పాల్గొన్నారు.

## కుంభాభిషేకానికి రు.2.50 లక్షలు వితరణ

కోట, ఆగస్టు 4 ప్రభాతవార్త: మండలం గూడలి గ్రామంలోని సంగమేశ్వరస్వామి ఆలయంలో ఈ నెల 11 నుంచి 13వ తేదీ వరకు మహా కుంభాభిషేక మహోత్స వాలు జరగనున్నాయి. ఈ క్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త గంగాప్రసాద్ దంపతులు 2.50 లక్షలు వితరణగా ఇచ్చినట్లు ఆలయ అర్చకులు కార్తీక్ స్వామి తెలిపారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం



సూళ్లూరుపేట, ఆగస్టు 4 ప్రభాతవార్త : ఆర్టీసీ బస్టాండ్ వద్ద సోమవారం లయన్స్ క్లబ్ ఆఫ్ సూళ్లూరుపేట, షార్ వారి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. లయన్స్ క్లబ్ సభ్యులు ఏడుకొండలు మనవడు శ్రవణ్ పుట్టినరోజు సందర్భంగా ఈ అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అడ్మినిస్ట్రేటర్ ఆదిశేషారెడ్డి, అధ్యక్ష కార్యదర్శులు లలిత, అరుణకుమారి, కోశాధికారి జానకిరెడ్డి, సభ్యులు రఘురామిరెడ్డి, అప్పారావు, అంకుల్‌రావు, మురళీధర్, వసుంధర, సంగీత తదితరులు పాల్గొన్నారు.

## అప్పులు బాధ తాళలేక ఓ వివాహిత మృతి!

దొరవారిసత్రం,ఆగస్టు 4 ప్రభాతవార్త: మండల పరిధిలోని మినమలమూడి గ్రామానికి చెందిన నల్లపాటి సుబ్బమ్మ 50 సంవత్సరాలు అప్పుల బాధలు తాళలేక ఓ వివాహిత పురుగుమందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మినమలమూడి గ్రామంలో చోటు చేసుకోగా ఆలస్యంగా సోమవారం వెలుగులోకి వచ్చింది. గ్రామస్తులు, పోలీసులు కథనం ఈనెల రెండో తేదీన పంట పొలాల్లోకి వెళ్లి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడుగా దీన్ని గుర్తించిన స్థానికులు చికిత్స నిమిత్తం సూళ్లూరుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా ఆమె పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్సకోసం తిరుపతికి తరలించారు. అక్కడ ఓ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మృతి చెందగా పోస్ట్ మార్టం నిమిత్తం నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రికి సోమవారం తరలించారు. కుటుంబ అప్పులు ఊబిలోకి కూరుకుపోవడం వల్లనే స్థితిలో ఆత్మహత్యకు పాల్పడినట్లు గ్రామస్తులు తెలియజేశారు మృతురాలుకు భర్త ఇద్దరు పిల్లలు ఉన్నారు డివి సత్రం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

## ఆలయానికి చెందిన స్థలం ఆక్రమణ!



గూడూరు, ఆగస్టు 4 ప్రభాతవార్తం : పట్టణంలోని ఇందిరానగర్ ప్రాంతంలో కోదండ రామస్వామి దేవస్థానం సంబంధించిన సర్వే నెంబర్ 1740లో ఆలయ భూమిని కొందరు ఆక్రమించుకొని అక్రమ కట్టడాలు చేపట్టారు. సోమవారం ఈ విషయం తెలిసి ఆలయ ఈవో రవి కృష్ణ ఆలయ సిబ్బంది, రెవెన్యూ సిబ్బందితో కలసి ఆలయ స్థలాన్ని సందర్శించారు. అనంతరం ఈవో రవి కృష్ణ మాట్లాడుతూ కోదండ రామస్వామి దేవస్థానం స్థలాన్ని కొందరు ఆక్రమించుకొని అక్రమ కట్టడాలు నిర్మించుకొని ఉన్నారని సమాచారంతో వెంటనే తొలగించాలన్నారు. అలా కాకుండా కాలయాపన చేస్తే ముందుగా నోటీసు ఇచ్చి తదుపరి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని వారు తెలిపారు. అనంతరం దేవస్థానం స్థలాన్ని రెవెన్యూ సిబ్బంది ద్వారా కొలతలు వేసి హద్దులు ఏర్పాటు చేసారు. ఎవరు కూడా దేవస్థానం స్థలంలోకి ప్రవేశించకూడదని హెచ్చరిక బోరులు కూడా ఏర్పాటు చేస్తామన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

గూడూరు, ఆగస్టు 4 ప్రభాతవార్త : రెండవ పట్టణ పరిధిలోని గాంధీనగర్ ప్రాంతంలో ఉన్న వెంకటేశ్వర్లు అనే వ్యక్తి తన ఇంట్లో అక్రమంగా 65 బస్తాల రేషన్ బియ్యాన్ని నిల్వ వుంచాడని విజిలెన్స్ ఎస్ఐ రామకృష్ణనాయక్ తెలిపారు. దీంతో విజిలెన్స్ ఎస్ఐ రామకృష్ణనాయక్ దాడులు నిర్వహించి అక్రమంగా నిల్వవుంచిన బస్తాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడుల్లో వీఆర్వో వెంకటరమణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇస్కాన్ ప్రచార కేంద్రం



గూడూరు, ఆగస్టు 4 ప్రభాతవార్త : గూడూరులో ఇస్కాన్ ప్రచార కేంద్రం ఆధ్వర్యంలో మహావతార్ నరసింహ చలనచిత్రం చూసేందుకు ఇస్కాన్ కేంద్రం వద్ద నుండి స్థానిక సుందర మహల్ వరకు ర్యాలీగా ప్రజలకు అవగాహన కల్పించారు. ఒక భక్తునికి ఆపద వస్తే భగవంతుని ఏ విధంగా అవతారం దాల్చారు. మహావతార నరసింహ చలనచిత్రం ద్వారా ప్రజలు తెలుసుకోవచ్చని తెలిపారు. తద్వారా ముక్తి మార్గం పొందవచ్చని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బలబద్ర గోపి దాస్ ప్రభు, శేషయ్య ప్రభు, భాను ప్రభు, వర్మ ప్రభు, నరేష్ ప్రభు, సురేంద్ర ప్రభు, వినీత్ ప్రభు ,రాజా ప్రభు, మాతాజీలు భక్తులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాల్లో విద్యా సామగ్రి పంపిణీ



పుత్తూరు, ఆగస్టు 4 ప్రభాతవార్త : మునిసిపాలిటీ పరిధిలోని చినరాజుకుప్పం ప్రాథమిక పాఠశాలలో సోమవారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పోతుగుంట విజయ్‌బాబు విద్యార్థులకు విద్యా సామగ్రి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ప్రాథమిక స్థాయి నుంచి ఉన్నత స్థాయి వరకూ విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకువస్తున్నారని తెలిపారు. అనంతరం విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు ధనపాల్, చంద్రయాదవ్, మధుసూదన్‌రాజు, ఆదికేశవులు నాయుడు, గోవర్ధన్ నాయుడు, కుమార్‌రెడ్డి, మణికంఠ, పోతుగుంట రమేష్, జనార్ధనయాదవ్, పరంధామ్ తదితరులు పాల్గొన్నారు.

## సమాజాభివృద్ధిలో వాణిజ్యం ఎంతో కీలకం



పుత్తూరు, ఆగస్టు 4 ప్రభాతవార్త : వాణిజ్యం వల్ల సమాజంలో సమాజాభివృద్ధి, ఆర్థిక స్థిరత్వం కలిగి ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ బి.చంద్రమౌళి అన్నారు. అంతర్జాతీయ వాణిజ్య దినోత్సవం సందర్భంగా సోమవారం కాలేజీలో వాణిజ్య శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమాజంలోని అనేక రంగాల్లో వాణిజ్యం ముఖ్యమైన రంగమని, అంతర్జాతీయ స్థాయి వాణిజ్యం ప్రపంచ దేశాల నడుమ ఆర్థిక సంబంధాలను మెరుగుపరచడంలో కీలకపాత్ర పోషిస్తుందని తెలిపారు. వాణిజ్య శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ ఎ.దేవకి మాట్లాడుతూ వాణిజ్యం గురించి అవగాహన చేసుకోవడం కామర్స్ విద్యార్థుల ముఖ్య కర్తవ్యమన్నారు. సమావేశంలో అధ్యాపకులు డాక్టర్ జి.గంగయ్య, డాక్టర్ వి.వాసవి, డాక్టర్ కె.శ్రీనివాసులు, లక్ష్మీబాయి, నాగరాజు, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.